RK అగ్ని న్యూస్
The Power Of Truth
9441533080 - 8309890844
ఫిబ్రవరి : 02 ఆదివారం సంపుటి : 29 సంచిక : 30

# ఫీజుపోరు కార్యక్రమాన్ని జయప్రదం చేయండి

### - పోస్టర్ ఆవిష్కరించిన ఎమ్మెల్యే తాటిపర్తి



అగ్ని న్యూస్,యర్రగొండపాలెం(ఫిబ్రవరి 01):

వైయస్ఆర్ సీపీ అధినేత, మాజీ సీఎం వైయస్ జగన్ మోహన్ రెడ్డి పిలుపు మేరకు వైయస్ఆర్ సీపీ ఆధ్వర్యంలో నిర్వహించనున్న ఫీజు పోరు కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని యర్రగొండపాలెం శాసనసభ్యులు తాటిపర్తి చంద్రశేఖర్ కోరారు. రాష్ట్రంలో ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిల విడుదల కోసం ఫిబ్రవరి 5 న తలపెట్టిన 'ఫీజు పోరు' కార్యక్రమానికి సంబంధించిన పోస్టర్ ను యర్రగొండపాలెం శాసనసభ్యులు తాటిపర్తి చంద్రశేఖర్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగ ఎమ్మెల్యే తాటిపర్తి చంద్రశేఖర్ మాట్లాడుతూ విద్యార్థుల సంక్షేమాన్ని గాలికి వదిలేసి వారి భవిష్యత్తుని అంధకారమయం చేస్తున్న కూటమి ప్రభుత్వ తీరుకు నిరసనగా జగన్ మోహన్ రెడ్డి పిలుపు మేరకు ఫిబ్రవరి 5న ఫీజు పోరు కార్యక్రమాన్ని చేపట్టనున్నామని తెలిపారు. బాధిత విద్యార్థులు, వారి తల్లిదండ్రులతో

2లో

### రాష్ట్రంలో పేదరికం ఉండకూడదన్నదే

# సీఎం చంద్రబాబు సంకల్పం

### - పెన్షన్ పంపిణీ కార్యక్రమంలో మంత్రి డోలా శ్రీ బాల వీరాంజనేయ స్వామి



అగ్ని న్యూస్, కంభం (ఫిబ్రవరి 01):

రాష్ట్రంలో పేదరికం ఉండకూడదన్నదే సీఎం చంద్రబాబు నాయుడు సంకల్పం అని సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి డోలా బాల వీరాంజనేయ స్వామి అన్నారు. బేస్తవారపేట మండలంలోని ఓబినేనిపల్లెలో సాంఘిక సంక్షేమశాఖ మంత్రి డోలా బాల వీరాంజనేయ స్వామి,ఎమ్మెల్యే అశోక్ రెడ్డిలు కలిసి శనివారం పింఛన్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ ఎన్నికల్లో ఇచ్చిన హామీ ప్రకారం పింఛన్లు పెంచామని, పెద్ద మొత్తంలో పింఛన్లు ఇస్తున్న ఏకైక రాష్ట్రం ఏపీ నే అని అన్నారు. భర్త చనిపోయిన వారికి వెంటనే పెంచిన పెన్షన్ మంజూరు చేస్తున్నామని అన్నారు. దివ్యాంగ విద్యార్థులకు వారి ఖాతాలోనే పింఛను

2లో

### రాష్ట్రాన్ని దివాళా తీయించిందే కాక

# మా ప్రభుత్వంపై విమర్శలా...?

### - వైసిపి నాయకుల పై ఎమ్మెల్యే కందుల ఫైర్



అగ్ని న్యూస్,మార్కాపురం (ఫిబ్రవరి 01):

రాష్ట్రాన్ని దివాళా తీయించిందే కాక మా ప్రభుత్వంపైనే విమర్శలా అని వైసిపి నాయకులపై మార్కాపురం శాసనసభ్యులు కందుల నారాయణ రెడ్డి ఫైర్ అయ్యారు. ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న పెన్షన్ల పంపిణీ కార్యక్రమం లో ఆయన పాల్గొన్నారు. పట్టణంలోని 10 వ వార్డులో నిర్వహించిన కార్యక్రమంలో ఇంటింటికి వెళ్లి పెన్షన్ దారులకు వారి ఇంటి వద్దనే ఉదయాన్నే పెన్షన్ అందించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాన్ని దివాలా తీయించి అప్పుల ఊబిలోకి నెట్టిన గత వైసిపి ప్రభుత్వం ఇప్పుడు

3లో

# ప్రతి నెల 1 న రాష్ట్రంలో పండుగ వాతావరణం...!

### - శివాపురంలో ఎన్టీఆర్ భరోసా పెన్షన్లు పంపిణీ చేసిన గూడూరి ఎరిక్షన్ బాబు



అగ్ని న్యూస్,పెద్దారవీడు (ఫిబ్రవరి 01):

మండలం లోని దేవరాజుగట్టు పంచాయతీ శివాపురం గ్రామంలో సర్పంచ్ మెట్టు లక్ష్మీదేవి శ్రీనివాసుల రెడ్డి ఆధ్వర్యంలో రాష్ట్రప్రభుత్వ ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న ఎన్టీఆర్ భరోసా పింఛన్‌పంపిణి కార్యక్రమంలో యర్రగొండపాలెం నియోజకవర్గ టీడీపీ ఇంచార్జ్ గూడూరి ఎరిక్షన్ బాబు పాల్గొన్నారు. రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం

2లో

## ఫీజుపోరు కార్యక్రమాన్ని జయప్రదం చేయండి

**మొదటి పేజీ తరువాయి**

కలిసి ఈ నిరసన పోరును నిర్వహించ బోతున్నామన్నారు. జిల్లా కలెక్టర్ కార్యాలయానికి శాంతియుత ర్యాలీగా వెళ్లి కలెక్టర్ కు పలు డిమాండ్లతో కూడిన వినతి పత్రం అందించ పోతున్నామని ఎమ్మెల్యే తాటిపర్తి చంద్రశేఖర్ తెలిపారు. గోడ పత్రిక ఆవిష్కరణ కార్యక్రమంలో పార్టీ నాయకులు కృష్ణారెడ్డి, గంటా వెంకట రమణారెడ్డి, గుమ్మ యల్లేష్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్రంలో పేదరికం ఉండకూడదన్నదే సీఎం చంద్రబాబు సంకల్పం

**మొదటి పేజీ తరువాయి**

జమ చేస్తున్నామని, వలస వెళ్లిన వారు  మూడు నెలలకు ఒకసారి పింఛను తీసుకుని వెసులుబాటు కల్పించినట్లు తెలిపారు. ఎన్నికల కోడ్ వల్ల సామూహిక గృహ ప్రవేశాల కార్యక్రమం వాయిదా వేయడం జరిగిందని,ప్రజలకు సులభంగా ప్రభుత్వ సేవలు అందించేందుకు వాట్సాప్ గవర్నన్స్  తీసుకొచ్చినట్లు తెలిపారు. ఫీజు రీయంబర్స్మెంట్ పై వైసీపీ తప్పుడు ప్రచారం సిగ్గుచేటని ఆయన అన్నారు.

## ప్రతి నెల 1 న రాష్ట్రంలో పండుగ వాతావరణం...!

**మొదటి పేజీ తరువాయి**

వచ్చిన దగ్గర్నుంచి ప్రతినెలా 1వ తేదీన పింఛన్ల పంపిణీతో పండగ వాతవరణం నెలకొంటోందని, ఇంటింటా తలుపుతట్టి పింఛన్లు అందిస్తుంటే వృద్ధులు, వితంతువులు, దివ్యాంగుల ఆనందానికి అవధులు లేవు అని  ఎరిక్షన్ బాబు అన్నారు. వైసీపీ పాలనలో పింఛన్లు ఎప్పుడొస్తాయో అని ఎంతో టెన్షన్కు గురయ్యేవారని కూటమి పాలనలో  పార్టీలకు అతీతంగా పింఛన్ అందుతుందని కూటమి ప్రభుత్వ పాలనలో పెద్ద కొడుకుగా సీఎం చంద్రబాబు, చిన కొడుకుగా డిప్యూటీ సీఎం పవన్ అండగా నిలబడ్డారని, వారిద్దరు రామలక్ష్మణుల్లా రాష్ట్రానికి అభివృద్ధి, సంక్షేమాన్ని అందిస్తున్నారని అన్నారు. ఈ సందర్భంగా గూడూరి ఎరిక్షన్ బాబు స్వయంగా శివాపురం గ్రామంలో లబ్ధిదారులకు పెన్షన్లు పంపిణీ చేశారు. ఉదయం 10 గంటలకే ఎర్రగొండపాలెం నియోజకవర్గంలో సచివాలయం సిబ్బందితో కలిసి 90 శాతం పెన్షన్లు పంపిణీ చేశామన్నారు.ఈ కార్యక్రమంలో టిడిపి మండల అధ్యక్షులు మెట్టు శ్రీనివాస రెడ్డి, మాజీ మండల అధ్యక్షులు గొట్టం శ్రీనివాస రెడ్డి, టిడిపి నెల్లూరు రూరల్ పరిశీలకులు గుమ్మా గంగరాజు, ఎంపీటీసీ దండ వెంకట నారాయణమ్మ వెంకటేశ్వర రెడ్డి,ఆనెకాళ్ళ శ్రీనివాస రెడ్డి, జిల్లా ఎస్సీ సెల్ నాయకులు జెడ్డా రవి , మాజీ ఎంపీపీ చంద్రగుంట్ల నాగేశ్వరావు, ఐ టిడిపి జిల్లా, నియోజకవర్గ అధ్యక్షులు నక్క శీను, తోకల ఎల్లయ్య, సర్పంచులు ఆకుమళ్ళ శ్రీనివాసరెడ్డి, ఇండ్ల రామకృష్ణారెడ్డి,చిన్న సత్యనారాయణ రెడ్డి, పుల్లా రెడ్డి,వెంకట నారాయణ రెడ్డి,లక్ష్మి రెడ్డి, నాగేశ్వర రెడ్డి,వెంకట రామి రెడ్డి మండల అధికారులు, శివాపురం గ్రామ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## రాయవరంలో ఫించన్ పంపిణీ చేసిన ఎంపీడీవో



అగ్ని న్యూస్,మార్కాపురం (ఫిబ్రవరి 01): మండలంలోని రాయవరం గ్రామంలో వ ంండల పరిషత్ అభివృద్ధి అధికారి భోగాని శ్రీనివాసులు, పంచాయతీ కార్యదర్శి మోహన్ రావు తో కలిసి ప్రతి గడపకి తిరిగి ఫించను పంపిణీ చేపట్టారు.ఈ సందర్భంగా ఫించను సక్రమంగా అందుతుందా లేదా ఎవరైనా ఏదైనా ఇబ్బందులు పెడుతున్నారా లేక డబ్బులు ఎవరైనా అడుగుతున్నారా అని ఫించన్ దారులను అడిగారు. ప్రజలు  సక్రమంగా ఫించన్ అందుతుందని ఎంపీడీవో శ్రీనివాసులు కి పత్రిక ముఖంగా తెలియజేశారు.

# బడ్జెట్ అన్ని వర్గాల వారికి సంతృప్తి ఇచ్చింది

### - బీజేపీ రాష్ట్ర నాయకులు డాక్టర్ ఏలూరి



(అగ్ని ప్రతినిధి, విజయవాడ)

కేంద్ర ప్రభుత్వం శనివారం ప్రవేశపెట్టిన బడ్జెట్ పై ఆంధ్రప్రదేశ్ బీజేపీ రాష్ట్రనాయకుడు డాక్టర్ ఏలూరి రామచంద్రా రెడ్డి సంతోషం వ్యక్తం చేశారు. ఈ మేరకు బడ్జెట్ అనంతరం ఆయన విలేఖరులతో మాట్లాడుతూ..,ఈ బడ్జెట్ పేదలు, సామాన్యుల్లో విశ్వాసం నింపిందని, ముఖ్యంగా వేతన జీవులకు కేంద్ర ప్రభుత్వం భారీ ఊరట కల్పించిందన్నారు.రూ. 12 లక్షల వరకు ఆదాయపు పన్ను నుంచి మినహాయింపు ఇవ్వడం గొప్ప విషయం అన్నారు. గతంలో ఏ ప్రభుత్వం ఇటువంటి సాహసం చేయలేదని.. ఈ విషయంలో  ప్రధాని నరేంద్ర మోదీ , ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ కి కృతజ్ఞతలు తెలుపుతున్నానని అన్నారు. అలాగే క్యాన్సర్ వంటి  తీవ్రమైన వ్యాధుల కోసం ఉపయోగించే ఔషధాలపై పన్ను మినహాయింపు ఇవ్వడం కూడా గొప్ప విషయం అన్నారు. ఆంధ్రప్రదేశ్ అభివృద్ధికి బడ్జెట్ లో అధిక నిధులు కేటాయించారన్నారు. ఈ సందర్భంగా పోలవరం ప్రాజెక్టు నిర్మాణం, జాతీయ రహదారుల అభివృద్ధి, విశాఖ స్టీల్ ప్లాంట్ కోసం బడ్జెట్ లో కేటాయించడం ద్వారా ఏపీ అభివృద్ధికి బీజేపీ ప్రభుత్వం చిత్తశుద్ధితో వ్యవహరిస్తుందని తెలిపారు. అలాగే ఈ బడ్జెట్ లో సూక్ష్మ, చిన్న, మరియు మధ్య తరహా పరిశ్రమలకు 20 కోట్ల వరకు రుణ సదుపాయం ఇవ్వడం పట్ల ఒక ఫార్మా కంపెనీ అధినేతగా  ఎంతో సంతోషిస్తున్నాని అన్నారు.. ఈ నిర్ణయం కారణంగా ఆయా పరిశ్రమల్లో 36 శాతం ఉత్పాదకత ఉంటుందని ఏలూరి ఆశాభావం వ్యక్తం చేశారు. భారతదేశంలో ప్రతి ఇంటికి నీటి కనెక్షన్ కోసం చేపట్టిన జల్ జీవన్ మిషన్ని 2028 వరకు పొడిగించడం కూడా పేదలకు ఊరట కలిగించే విషయం అన్నారు ఏలూరి.. ఈ నిర్ణయం ద్వారా ప్రజలకు స్వచ్ఛమైన తాగునీరు అందుతుందన్నారు. మరోవైపు అన్ని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలకు బ్రాడ్ బ్యాండ్ సదుపాయం కల్పించి.. విద్యార్థులకు అత్యుత్తమ విద్యను అందించేందుకు కృషి చేపట్టడం ప్రధాని మోదీ  విజన్ కు నిదర్శనం అని డాక్టర్ రామచంద్రారెడ్డి అన్నారు.



## భర్త మరణం తో 40 రోజుల్లోనే భార్యకు ఫించన్ అందచేత

అగ్ని. న్యూస్,మార్కాపురం (ఫిబ్రవరి 01): పట్టణం లోని 21 వ బ్లాక్ లోని మిరియాల పెద్దక్క అనే మహిళ భర్త పింఛను తీసుకుంటూ  ఇటీవల మరణించారు.భర్త మరణించినట్లైతే భార్యకు నెలలో పింఛను మంజూరు చేస్తామని ఎన్డీఏ ప్రభుత్వం చెప్పిన విధంగా భర్త చనిపోయిన 40 రోజుల లోపు మిరియాల పెద్దక్క కు ఫించన్ మంజూరు చేసి 4000 రూపాయలను మంజూరు పత్రము ను శనివారం అందజేయడం జరిగినది. ఈ కార్యక్రమంలో టీటీడీ నాయకులు మౌలాలి, గఫార్, జనసేన నాయకులు వీరయ్య, శ్రీను, బీజేపీ నాయకులు కృష్ణారావు,సచివాలయ వెల్ఫేర్ సిబ్బంది పాల్గొన్నారు.

అగ్ని దిన పత్రికలో  మీ ఇష్టమైన వారికి జన్మదిన  శుభాకాంక్షలు తెలపండి
కేవలం 499/- మాత్రమే   only soft copy

## రాష్ట్రాన్ని దివాళా తీయించిందే కాక మా ప్రభుత్వంపై విమర్శలా...?

మొదటి పేజీ తరువాయి

తెలుగుదేశం ప్రభుత్వం పై బురద చల్లటం సిగ్గుచేటని అన్నారు. రాష్ట్ర ఆర్థిక వ్యవస్థను గత వైసిపి ప్రభుత్వం అన్ని విధాల సర్వనాశనం చేసిందని అయినా దేనికి వెరవకుండా తిరిగి రాష్ట్ర ఆర్థిక వ్యవస్థను పట్టాలెక్కిస్తున్న మా పెద్దాయన ఆంధ్ర ప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, యువ నాయకులు నారా లోకేష్ బాబు ప్రతి నెలఒకటవ తేదీ ఉదయానికే సంక్షేమ పెన్షన్లను, పెన్షన్ దారుల ఇంటి వద్దనే ఇప్పిస్తున్నారని, అలాగే ప్రభుత్వ ఉద్యోగులకు కూడా ఒకటో తేదీ తమ జీతాలుఎకౌంట్లో పడుతున్నాయని ఇది ప్రజలు గమనించాలన్నారు. ఆర్థికంగా ఎన్ని ఇబ్బందుల్లో ఉన్నా కూడా రాష్ట్రం ప్రభుత్వం అభివృద్ధి పనులను పరుగులెత్తిస్తున్నారని, సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నారని అన్నారు. అధికారం కోల్పోయిన ఏడు నెలలకే వైసీపీ నాయకులు ఓర్వలేక తెలుగుదేశం ప్రభుత్వం పై విమర్శలు చేస్తున్నారని ఆయన విమర్శించారు. ఈరోజు వైసీపీ నాయకులు ఫీజు రీయింబర్స్మెంట్ పై ఆందోళనలు చేపట్టడం ఎంతవరకు సమంజసమని గత వైసిపి ప్రభుత్వం లోనేరీయింబర్స్మెంట్ ను విద్యార్థులకు అందకుండా వారి ఉసురు పోసుకున్నారని పేర్కొన్నారు.ఇప్పుడు తెలుగుదేశం ప్రభుత్వంపై విమర్శలు చేయటం ఏమిటని అన్నారు.ఈ పెన్షన్ల పంపిణీ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ నారాయణరావు, టిడిపి పట్టణ అధ్యక్షులు డాక్టర్ మౌలాలి, 33 వ వార్డు కౌన్సిలర్ నాలి కొండయ్య యాదవ్, మర్రి కొండలు, పటాన్ ఖాన్, పటాన్ ఇబ్రహీం, కొప్పుల శ్రీను, మాలపాటి వెంకట్ రెడ్డి, అంజన్ సింగ్, సచివాలయ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## పెన్షన్ పంపిణీ చేసిన కౌన్సిలర్ నాలి కొండయ్య యాదవ్



అగ్ని న్యూస్,మార్కాపురం(ఫిబ్రవరి 01): పట్టణంలోని 33 వ వార్డు నందు శనివారం మార్కాపురం శాసనసభ్యులు కందుల నారాయణరెడ్డి ఆదేశాల మేరకు సచివాలయం సిబ్బంది తో కలిసి కౌన్సిలర్ నాలి కొండయ్య యాదవ్ పెన్షన్ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా నాలికొండయ్య యాదవ్ మాట్లాడుతూ...సీఎం చంద్రబాబు సారథ్యంలోని ఎన్డీఏ కూటమి సంక్షేమానికి పెద్దపీట వేసింది అని అన్నారు. అధికారం చేపట్టిన 7 నెలల్లోనే అసంఖ్యాకమైన సంక్షేమ కార్యక్రమాలతో ముందడుగు వేస్తోందని, వృద్ధాప్య పెన్షన్ ను రూ 3 వేల నుంచి రూ 4వేలకు పెంచినట్లు తెలిపారు. దివ్యాంగుల పెన్షన్ ను రెట్టింపు చేసి రూ 6 వేలు చెల్లిస్తోందని,దీపం -2 పథకం ద్వారా ఏడాదికి మూడు గ్యాస్ సిలిండర్లను ఉచితంగా ఇస్తోందని అన్నారు.మెగాడీఎస్సీ ని ప్రకటించి నిరుద్యోగుల జీవితాలలో వెలుగులు నింపిందని,గీత కార్మికులకు 10 శాతం మద్యం షాపులను కేటాయించింది అన్నారు. అర్చకుల వేతనాన్ని రూ 10 వేల నుంచి రూ 15 వేలకు పెంచడం, దేవాలయాల్లో ధూప దీప నైవేద్యాలకు రూ 5 వేల నుంచి రూ 10 వేలకు పెంచినట్లు తెలిపారు. ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్ ని రద్దు చేసింది అని,ఉచిత ఇసుక పాలసీని అమలు చేస్తోందని డ్వాక్రాకు వడ్డీ లేని రుణాల పరిమితిని రూ 10 లక్షల కు పెంచిందన్నారు. ఇంటర్ విద్యార్థులకు మధ్యాహ్న భోజనాన్ని ప్రవేశపెట్టింది. రూ 5 లకే భోజనాన్ని అందిస్తూ అన్నా క్యాంటీన్లను నిర్వహిస్తోంది. ఇలా అసంఖ్యాకమైన సంక్షేమ కార్యక్రమాలను అమలు చేస్తూ రాష్ట్రంలోని అన్ని వర్గాల ప్రజల ప్రశంసలు పొందుతోంది ఎన్డీఏ ప్రభుత్వం అని అన్నారు.



## కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్ హర్షణీయం

### - బిజెపి నియోజకవర్గ ఇన్చార్జి పివి కృష్ణారావు

అగ్ని న్యూస్,మార్కాపురం (ఫిబ్రవరి 01): కేంద్ర ఆర్థిక శాఖ మంత్రి నిర్మల సీతారామన్ దేశవ్యాప్తంగా వరుసగా ఎనిమిదో సారి ప్రవేశపెట్టిన బడ్జెట్ పేదలకు బడుగు బలహీన వర్గాలకు చేయూత నిచ్చే విధంగా ఉందని మార్కాపురం భారతీయ జనతా పార్టీ నియోజకవర్గ ఇన్చార్జి పివి కృష్ణారావు అన్నారు. ఈ సందర్భంగా పివి కృష్ణారావు మాట్లాడుతూ దేశానికి పట్టుకొమ్మలైన గ్రామాల కోసం కేంద్రం ప్రవేశపెట్టిన బడ్జెట్ తో దేశంలోని గ్రామాలు పట్టణాలు నగరాలు అభివృద్ధి చెందే విధంగా బడ్జెట్ ఉందని హర్షం వ్యక్తం చేశారు. ఈ బడ్జెట్ నందు గరీబ్ యూత్ అన్నదాత నారీ వర్గాలకు ప్రాధాన్యత ఇచ్చే విధంగా మంత్రి నిర్మలా సీతారామన్ బడ్జెట్ ప్రవేశపెట్టడం జరిగిందని అన్నారు. సబ్ కా సాత్ సబ్ కా వికాస్ అనే నినాదంతో వికసిత భారత్ లక్ష్యంగా ముందుకు సాగుతున్నామని చేపట్టిన సంస్కరణలు దేశవ్యాప్తంగా చర్చనీయాంశంగా మారాయని చెప్పారు. భారత్ అధిక వృద్ధి సాధిస్తున్న దేశంగా నిలిచిందని అన్నారు. దేశంలో భారతీయ జనతా పార్టీ గద్దెనెక్కిన తరువాత దేశం ముందుకు వెళ్లే దిశగా అన్ని విధాల కృషి చేస్తుందని మళ్లీమళ్లీ మనం భారతీయ జనతా పార్టీ నే గద్దెనెక్కించాలని కోరారు. అదేవిధంగా ఆంధ్రప్రదేశ్ అభివృద్ధి కోసం బడ్జెట్ ప్రవేశపెట్టిన దేశ ప్రధాని నరేంద్ర మోడీ, నిర్మల సీతారామన్ తదితర నాయకులందరికీ రుణపడి ఉంటామని తెలిపారు.

## సిమెంట్ రోడ్డు కు శంకుస్థాపన చేసిన రాష్ట్ర మంత్రి డోలా



అగ్ని న్యూస్, రాచర్ల ( ఫిబ్రవరి 01) :రాచర్ల మండలం, యడవల్లి గ్రామ పంచాయతీ పరిధిలో నూతనంగా ప్రారంభించనున్న లెదర్ పార్క్ భవన రహదారికి రూ. 60 లక్షలతో ఏర్పాటు చేయనున్న నూతన సిమెంట్ రోడ్డు కు మంత్రి డోలా శ్రీ బాల వీరాంజనేయ స్వామి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇచ్చిన హామీలను నెరవేర్చే దిశగా కూటమి ప్రభుత్వం కట్టుబడి ఉందని అన్నారు. కార్యక్రమంలో రాష్ట్ర లిడ్ క్యాప్ చైర్మన్ పిల్లి మాణిక్యారావు, గిద్దలూరు శాసనసభ్యులు ముత్తుముల అశోక్ రెడ్డి,నియోజకవర్గ జనసేన పార్టీ ఇంచార్జి బెల్లంకొండ సాయి బాబు,బి జె పి నాయకులు జె వి నారాయణ పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించి శిలాఫలకాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎన్డీయే ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక అభివృద్ధి పరుగులు పెడుతుందని, అభివృద్ధి, సంక్షేమమే కూటమి ప్రభుత్వ లక్ష్యమన్నారు.

ప్రపంచం ఇప్పుడు మీ చేతిలో : అగ్ని దిన పత్రికలో మీ ఇష్టమైన వారికి జన్మదిన శుభాకాంక్షలు తెలపండి
కేవలం 499/- మాత్రమే only soft copy



# వ్యవసాయానికి సామాన్యులకు పెద్దపీట

## - కేంద్ర బడ్జెట్ పై ఎంపీ మాగుంట

అగ్ని న్యూస్,ఒంగోలు (ఫిబ్రవరి 01): వికసిత భారత్ లక్ష్యంగా లోక్ సభలో కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ రూ. 50,65,345 కోట్లతో 8 వ సారి ప్రవేశ పెట్టిన 2025-26 కేంద్ర వార్షిక బడ్జెటులో వ్యవసాయానికి మరియు మధ్యతరగతి వారికి పెద్ద పీట వేశారు అని ఒంగోలు ఎంపీ మాగుంట శ్రీనివాసులు రెడ్డి అన్నారు వ్యవసాయం ప్రోత్సాహానికి పి.యం. ధన ధాన్య కృషి యోజన కొత్త పథకం, కిసాన్ క్రెడిట్ కార్డుల రుణ పరిమితి పెంపు, రైతులకు వడ్డీ రాయితీ పెంపు, అసోంలో 12 7 లక్షల టన్నుల యూరియా ప్లాంట్, బీహార్ లో నేషనల్ ఫుడ్ టెక్నోలజీ ఇన్స్టిట్యూట్ తో పాటు, కొత్త పరిశ్రమలు ఏర్పాటు దారులకు రుణ పరిమితి పెంపు, వార్షిక ఆదాయం 12 లక్షల వరకు ఆదాయ పన్ను మినహాయింపు, దేశంలో 120 విమానాశ్రయాల ఏర్పాటు, ఎలక్ట్రిక్ వాహనాల - సముద్ర ఉత్పత్తుల - పలు ఔషదాలపై పన్ను తొలగింపు, తగ్గింపు, 75 వేల మెడికల్ సీట్లు పెంపుదల, 120 విమానాశ్రయాల ఏర్పాటు, రాష్ట్రాలకు రూ.1.5 లక్షల కోట్ల రుణాల పై ఆయన సంతృప్తి వ్యక్తం చేశారు.విభజనతో గత ప్రభుత్వ అస్థవ్యస్థ చర్యలతో ఆర్థికలోటులో వున్న ఆంధ్రప్రదేశ్ కు ప్రత్యేకంగా అన్ని విషయాలలో తప్పక న్యాయం చేస్తారని ఆశిస్తూ భారత ప్రధాని,మోదీ కి, కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ కి కృతజ్ఞతలు తెలిపారు.

# ఫించన్ సొమ్ము స్వాహా చేసిన సచివాలయం ఉద్యోగి




అగ్ని న్యూస్, మార్కాపురం (ఫిబ్రవరి 01): మార్కాపురం పట్టణం లో సచివాలయం ఉద్యోగి ఫించన్ నగదుతో పరారైనట్లు అధికారులు తెలిపారు.లబ్ధి దారులకు పంపిణీ చేసే 2.66 లక్షలతో అడ్మిన్ పాలడుగు వెంకటేశ్వర్లు పరారైనట్లు మునిసిపల్ అధికారులు నిర్ధారించారు.18 వ వార్డులో 60 మంది లబ్ధి దారులకు ఇవ్వాల్సిన ఫించన్ నగదు ఎత్తు కెళ్లారని, ఈ ఘటనపై మునిసిపల్ కమిషనర్ నారాయణ రావు పోలీస్ స్టేషన్ లో పిర్యాదు చేశారు.

# గుండ్లకమ్మ రిజర్వాయర్ లో మీనోత్సవం




అగ్ని న్యూస్, ఒంగోలు (ఫిబ్రవరి 01): గత ప్రభుత్వంలో జిల్లాలో ఉన్న గుండ్లకమ్మ రిజర్వాయర్ ను సర్వనాశనం చేసింది అని రాష్ట్ర మంత్రులు గొట్టిపాటి రవికుమార్, డోలా శ్రీ బాల వీరాంజనేయ స్వామి ఆరోపించారు. శనివారం ఏపీ ప్రభుత్వం గుండ్లకమ్మ రిజర్వాయర్ లో మీనోత్సవ నిర్వహించింది.ఈ కార్యక్రమానికి మంత్రులు గొట్టిపాటి రవికుమార్, మంత్రి డోలా బాల వీరాంజనేయ స్వామి లు పాల్గొన్నారు. కార్యక్రమంలో భాగంగా ఇరువురు మంత్రులు 20 లక్షల చేప పిల్లలను వదిలి పెట్టారు. గొట్టిపాటి రవి కుమార్ మాట్లాడుతూ గుండ్లకమ్మ ప్రాజెక్టుపై ఆధారపడి చాలా మంది ప్రజలు జీవిస్తున్నారని తెలిపారు.గత ఐదేళ్లలో వైసీపీ ప్రభుత్వం గుండ్లకమ్మ ప్రాజెక్టును సర్వనాశనం చేసిందని విమర్శించారు. ప్రాజెక్టు గేట్లు విరగగొట్టి అక్రమ ఇసుక తవ్వకాలతో కోట్లు కొల్లగొట్టారని ఆరోపించారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాగానే రూ. పది కోట్లు ఖర్చుతో గేట్లను అమర్చుతోందని పేర్కొన్నారు. అతి త్వరలోనే గుండ్లకమ్మ నిర్వాసితులకు ఇళ్ల స్థలాలు పంపిణీ చేస్తామని హామీ ఇచ్చారు. కూటమి ప్రభుత్వం రైతుల సంక్షేమానికి కట్టుబడి ఉందని ఈ సందర్భంగా మంత్రి గొట్టిపాటి రవి కుమార్ స్పష్టం చేశారు. తుంగభద్ర వరదల సమయంలో చంద్రబాబు నాయడు చేపట్టిన చర్యలు చరిత్రలో మిగిలి పోతాయని కొనియాడారు.అటు కర్ణాటక ప్రభుత్వం తుంగభద్ర విషయంలో చేతులెత్తేసినా కానీ మన మంత్రులు రామానాయుడు, పయ్యావుల కేశవ్ యుద్ధప్రాతిపధికన నిపుణుడు కన్నయ్య తో కలిసి వెళ్లి గేట్లు బిగించి కర్నూలు రైతాంగాన్ని కాపాడారని పేర్కొన్నారు. వైసీపీ హయాంలో పులిచింతల గేట్లు కొట్టుకు పోతే...అన్నమయ్య ప్రాజెక్టే ఏకంగా కొట్టుకు పోయిందని అన్నారు. సాగు నీటి ప్రాజెక్టుల నిర్వహణను వైసీపీ అధికారంలో ఉన్నప్పుడు గాలికి వదిలేసిందన్నారు. 7 నెలల్లో కూటమి ప్రభుత్వం అనేక కార్యక్రమాలను ప్రజా సంక్షేమం కోసం తీసుకొచ్చిందని మంత్రి గొట్టిపాటి రవి కుమార్ తెలిపారు. 7 నెలల్లోనే మా ప్రభుత్వం సీసీ రోడ్లు, గుంతలు పూడ్చడం, పింఛన్ల పెంపు, అన్న క్యాంటీన్లు ఏర్పాటు చేసినట్లు పేర్కొన్నారు. కానీ వైసీపీ నాయకులు కావాలని కూటమి ప్రభుత్వం పై విషం చల్లుతున్నారని ఆరోపించారు. తమ పై నమ్మకంతో ఓట్లు వేసి గెలిపించిన ప్రజలకు జవాబుదారీ తనంతో అభివృద్ధిని అందిస్తామని హామీ ఇచ్చారు. మరో మంత్రి డోలా బాలా వీరాంజనేయ స్వామి మాట్లాడుతూ గత ప్రభుత్వం ప్రాజెక్టుల గేట్ల మరమ్మత్తులకు, గ్రీసుకు డబ్బులివ్వలేదని ఆరోపించారు. దీంతో గేట్లు కొట్టుకుపోయి, అపార నష్టం జరిగిందని అన్నారు. మా నాయకుడు ప్రతిపక్షంలో ఉండి గేట్ల వద్దకు వెళ్తుంటే హడావుడి చేసి గేట్లు వద్దకు రానీయలేదని పేర్కొన్నారు. దీంతో మళ్లీ ఇంకో గేటు కొట్టుకు పోయిందని చెప్పారు. ఇలా గేట్లు కొట్టుకుపోయి తీవ్ర నష్టం వాటిల్లింది అని చెప్పారు. గేట్లు కొట్టుకుపోవడం కారణంగా లక్షలాది మత్స్య సంపద కొట్టుకు పోవడమే కాకుండా నీరు వృధాగా వెళ్లిపోవడంతో రైతుల పొలాలు ఎండిపోయాయి అని అన్నారు. అప్పుడు రైతుల ది అరణ్య రోదన అయిందని, మత్స్యకారుల్లో ఎక్కువ భాగం గిరిజనులే ఉన్నారని తెలిపారు మ.వారు తాము తీవ్రంగా నష్టపోయామని గగ్గోలు పెడితే వారిని కూడా ఆనాడు చులకనగా చూశారని ఆరోపించారు.పోలవరాన్ని అటకెక్కించారు,మేము వచ్చాక పనులు మొదలుపెట్టాం అని అన్నారు మ.ఎన్టీయే ప్రభుత్వంలో కొట్టుకుపోయిన గేట్ల కు మరమ్మత్తులు చేయడం జరిగింది. అందుకు నిధులు విడుదల చేయడం జరిగింది. విద్యుత్ శాఖామాత్యులు గొట్టిపాటి రవి, నేను, జిల్లా అధికారులు కూడా ఈ ప్రాంత ప్రజలకు ప్రాజెక్టు ద్వారా మళ్లీ నీరు వదిలేందుకు కృషి చేశామని చెప్పారు. కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ తమీమ్ అన్సారియా, ఎమ్మెల్యే విజయకుమార్, మత్స్యశాఖ అధికారులు పాల్గొన్నారు.

ప్రపంచం ఇప్పుడు మీ చేతిలో :
అగ్ని దిన పత్రికలో మీ ఇష్టమైన వారికి జన్మదిన శుభాకాంక్షలు తెలపండి
కేవలం 499/- మాత్రమే only soft copy


08596 - 223005
8790373006
బాలాజి ఇన్ లాడ్జి
A.C. Dining Hall
మార్కాపురం, ప్రకాశంజిల్లా
BALAJI INN LODGE
BALAJI INN
A.C DINING HALL


KAMALA GROUP OF EDUCATIONAL INSTITUTIONS
MARKAPURAM
KAMALA HIGH SCHOOL
Affiliated to CBSE, New Delhi
(Markapur, Prakasam (Dt), A.P - 523316)
SRI . P.PAVAN KUMAR
Sec & Correspondent
Affiliation No : 130707
ADMISSIONS OPEN NOW
9052410099
9121214830
FIRST EVER AFFILIATED CBSE
SCHOOL IN MARKAPUR DIVISION
TOP CLASS
INFRASTRUCTURE
BASKETBALL COURT
SKATING RINK
AUDITORIUM
ACTIVITY ROOMS
COMPUTER LAB
COMPOSITE LAB
LIBRARY
DIGITAL CLASSROOMS
INDIVIDUAL DIGITAL LOCKERS FOR STUDENTS
SOLAR POWERED CAMPUS
WE SET
WE FOLLOW
STANDARDS
FACILITIES
NCC
Technology Enabled
Safe Transport
Semi Residential
MR.S.I.SHAREEF.M.A.,M.ED
PRINCIPAL
35+ Years of International Experience
CBSE Appcinted Mentor
Led student Delegations to NASA
Committed towards All-Round Development of students
Admissions Open
9052410099
9121214830
ONLY FEW SEATS LEFT
CBSE CURRICULUM - NURSERY TO GRADE X
CBSE Curriculum | Quality Education | Good Infrastucture | Student Progression Tracker | Parent-Teacher Interactions
(Markapur, Prakasam (Dt) A.P - 523316)
www.kamalaeducation.org







Printed, Published & Owned by K.V.RAMANA RAO, APTEL 0548/01/1997 SV Printers - Markapur.(K.Rama Krishna- 9441533080/ 8309890844)